తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం 25 మే 2026 | పేజీలు : 8

# పుష్కరాలు భారతీయ సంస్కృతికి ప్రతీక

## పుష్కర స్నానం ఆచరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



**మంథని,(జనంసాక్షి ):** పుష్కరాలు భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపోందిస్తా యని కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. మంథని నియోజకవర్గంలోని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో నిర్వహిస్తున్న శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల్లో శ్రీను బాబు ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ స్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. పుష్కరాలు భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని శ్రీను బాబు అన్నారు. ఆయన వెంట భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్మూర్ లో చీత ఫోర్స్ మెరుపు దాడి

- పేకాట స్థావరం గుట్టురట్టు,నగదు,కార్లు,సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

**ఆర్మూర్, మే 24 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై చీత ఫోర్స్ పోలీసులు ఆదివారం మెరుపు దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు.జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు, సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ పర్యవేక్షణలో చీతా ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేపూర్ గ్రామ శివారులో సాయన్న ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున పేకాట సాగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందుకున్నారు. చీతా టీం సభ్యులు ఫామ్ హౌస్ చుట్టు ముట్టి తప్పించుకోబోతున్న ముగ్గురు జూదరులను చాకచక్యంగా పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.18,500 నగదు,రెండు కార్లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో విచారణ నిమిత్తం అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఫామ్ హౌస్‌లు, తోటలు, రహస్య ప్రదేశాలలో ఎలాంటి జూదం,పేకాట క్లబ్బులు నిర్వహించినా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

# లూజు లైన్లను సవరించాలిసెస్ కార్యాలయం ముందు రైతులు ధర్నా

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గడ్డి కట్టలు,మోటార్లు కేబుల్ దగ్ధం

**గంభీరావుపేట మే 24( జనంసాక్షి);**
విద్యుత్ తీగలు లూజుగా ఉన్న వైర్లను సవరించాలంటూ రైతులు రోడ్ ఎక్కారు, వివరాలకు వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రోడ్డుపై రైతులు బైఠాయించి సెస్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు, ముస్తఫా నగర్ గ్రామ పంట పొలాల్లో 11 కెవి విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ వల్ల, పంట పొలాలలో వ్యవసాయ మోటార్ల వైర్లు, పశుగాసం, దగ్ధమయ్యాయని మేము ఎవరు చూడకపోతే పెద్ద మొత్తంలో ప్రమాదం జరిగేదని వారు తెలిపారు, గత సంవత్సరాలుగా చాలాసార్లు విద్యుత్ అధికారులకు చేతికందినంత దగ్గరలో 11 కేవీ వైర్ ఉన్నాయని విన్నవించుకున్న పట్టించుకోవడం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని రైతులు కోరారు, అగ్నికి దగ్ధమైన వాటికి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో చిలుక, స్వామి, రాజు,అనిల్, చిలుక నందం, రంజిత్, దినేష్ రెడ్డి, చిలుక సతీశ్, సత్తయ్య, చిలుక స్వామి, పిల్లి వెంకట్, చేరి పల్లి లింగం, పిల్లి మహేష్, ముత్యాల, పిల్లి సత్తయ్య రాజిరెడ్డి,పాల్గొన్నారు.







# ఆంజనేయస్వామిని దర్శించుకున్న కరీంనగర్ మేయర్

**మల్యాల మే 24 (జనంసాక్షి)**
తెలంగాణలో శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు,ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మేయర్ కు శేష వస్త్రం కప్పి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## ఆలయంలో భక్తుల రద్దీ



ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రఘు, ముఖ్య అర్చకులు రాము,చిన్న రాము,అభిలాష్, ఏఎస్ఐ చిలుకా శ్రీనివాస్,టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్త చిటికెనను ఘనంగా సన్మానించిన బాల్యమిత్రులు



**సిరిసిల్ల టౌన్ మే 23 (జనం సాక్షి):** పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత, ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు చిటికెన కిరణ్ కుమార్‌ను ఆయన బాల్యమిత్రులు సిరిసిల్లలో ఘనంగా సన్మానించారు. విజ్ఞాన వర్ధిని హై స్కూల్‌కు చెందిన 1995--96 బ్యాచ్ బాల్యమిత్రులు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చేనేత రాట్నం, జ్ఞాపిక, శాలువాలతో ఆయనను సత్కరించి తమ అభిమానం, గౌరవాన్ని చాటుకున్నారు.తెలుగు సాహిత్యంలో తన రచనల ద్వారా విశిష్ట సేవలు అందిస్తూ, సామాజిక మరియు సాహిత్య అంశాలపై వెయ్యికి పైగా రచనలు చేసి, వందకు పైచిలుకు పత్రికలలో తన ఆలోచనలను పాఠకులకు చేరవేస్తూ సమాజ చైతన్యానికి కృషి చేస్తున్నారని మిత్రులు కొనియాడారు. సాహిత్యాన్ని కేవలం సృజనాత్మక ప్రక్రియగా కాకుండా సామాజిక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతున్న చిటికెన కిరణ్ కుమార్ సేవలను వారు ప్రశంసించారు.ఈ సందర్భంగా చిటికెన కిరణ్ కుమార్ మాట్లాడుతూ, సాహిత్య రంగంలో అనేక అవార్డులు అందుకున్నప్పటికీ చిన్ననాటి మిత్రుల సమక్షంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం తన జీవితంలో ప్రత్యేక అనుభూతిని కలిగించిందని అన్నారు. ఇలాంటి ఆప్యాయత, బాధ్యతను పెంచిం దని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**రుద్రంగి మే 24 (జనం సాక్షి)**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహేష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ గండి నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,గడ్డం శ్రీనివాస్,కొమిరె శంకర్,పల్లి గంగాధర్, ఎర్రం సునీల్,దయ్యాల శ్రీనివాస్,తర్రె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల సంక్షేమానికి పెద్దపీట

**చొప్పదండి, మే 24( జనం సాక్షి ):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో భద్రాద్రి క్రికెట్ టీం నిర్వాహకులు మరిమడ్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సిపిఎల్ ఐదవ సీజన్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలను చదువుతోపాటు అలవాటు చేసుకుంటే క్రమశిక్షణతో కూడిన జీవితం అలవాటవుతుందని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. చొప్పదండి మండలంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చొప్పదండి మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భారతదేశంలో నడుస్తున్న ఐపీఎల్ పోటీలకు సమానంగా చొప్పదండి పట్టణంలో సిపిఎల్ పోటీలను గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్న నిర్వాహకుడు మరిమడ్ల రాజిరెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిపిఎల్ పోటీలలో గెలుపొందిన మొదటి వార్డు టీం సభ్యులకు, రన్నరపుగా నిలిచిన 12వ టీం సభ్యులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి ,గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి -తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ,మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెరుమండ్ల గంగయ్య కొట్టి అశోక్ ,జెసి కళాశాల యాజమాన్యం సింహాచలం హరికృష్ణ, భద్రాద్రి క్రికెట్ టీం నిర్వాహకులుపాల్గొన్నారు.



## గాజనవేన మల్లమ్మ మరణానికి కారణమైన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికురాలు గాజనవేన మల్లమ్మ ఈనెల 21న విధులు నిర్వహించి వడ దెబ్బతో పని ప్రాంతంలో మూర్ఛపోయింది. ఇది ఎవరు గమనించలేదు. తాను ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు ఎంతవెతికిన దొరకలేదు. దింతో పోలీసులకు పిర్యాదు చేసారు. చివరికి నిన్న సాయంత్రం 6 గంటలకు మల్లమ్మ వడ దెబ్బ తగిలి చనిపోయి శవమై కనిపించింది. ప్రభుత్వ హాస్పిటల్ మార్చురిలో ఉన్న మృత దేహాన్ని చూసి వరి కుటుంబ సభ్యులను పరమర్శించడం జరిగింది.ఈసందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం జే.ఏ.సి నాయకులు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న సందర్భంలో కార్మికులకు పని వేళల్లో వెసులుబాటు ఇవ్వకుండా కమిషనర్ పని చేయిస్తున్నారు. ఎండ తీవ్రత తట్టుకోలేక కార్మికులు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టడుతున్నారు. కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా పని చేస్తున్నారు.పని వేళలు మార్చాలని,కార్మికులకు రక్షణ కల్పించాలని, పనిముట్లు ఇవ్వాలని కార్మిక సంఘాల జే. ఏ. సి. గా ఎన్ని సార్లు కమిషనర్ కి చెప్పిన చెవిటివాడి ముందు శంఖం ఉడినట్టుగా కమిషనర్ గారు వ్యవహరించినారు. కమిషనర్ నిర్లక్ష్యం, మొండి తనం, ఎవరి సూచనలు పట్టించుకోక పోవడం, కార్మికులను బానిసలుగా చూస్తూ పని చేయించుకోవడంతోనే ఈరోజు మల్లమ్మ చనిపోయిందని అన్నారు. ఈ మరణానికి ముమ్మాటికీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ నని అన్నారు. అంతే కాదు అరుణ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుండి నేటి వరకు అనేక మంది కార్మికులను మార్చడం, తనకు ఇష్టం వచ్చినట్టు పని వేళలు మార్చడం, నెలల తరబడి విధుల్లోంచి తొలగించడం ఇలా కక్ష సాధింపులతో పాటు నెల నెల చీపుర్లు ఇవ్వకుండా ఊడ్చాలనడం ,గంపలు,తట్టలు ఇవ్వకుండానే చేతను ఎత్తి పోయాలి అనడం,గ్లౌజులు, మాస్కులు, బెల్లం, సబ్బులు ఇవ్వకపోవడం అయినా పనులు మాత్రం



చేయాలని పట్టు పట్టడం చూస్తుంటే కార్మికుల పట్ల ఎంత కర్కషంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుందని అన్నారు.అంతే కాదు చాలా మంది కార్మికులకు కాళ్ళు చేతులు విరగడం, దెబ్బలు తగిలాయి,అంతేకాదు ఈవారం లోపల ఇద్దరు సారయ్య లకు వడ దెబ్బ తగిలి 3,4 రోజులు హాస్పిటల్ లో చికిత్స పొందారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ నీ వెంటనే విధుల్లోంచి తొలగించాలని, కార్మికులకు రక్షణ కల్పించాలని అదేవిదంగా అరుణ శ్రీ కారణంగా చనిపోయిన మల్లమ్మ కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అదేవిదంగా ప్రభుత్వ పరంగా రావాల్సిన బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రేణికుంట్ల సారయ్య, కిషన్ నాయక్, రమణ, వేల్పుల రాయమల్లు,రొడ్డ రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జువ్వాడి

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :-** మెట్ పల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం వల్ల ఈతవనం కాలిపోగా ఆదివారం గ్రామస్తులతో కలిసి ఈతవనాన్ని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కొరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం జిల్లా కలెక్టర్ తో చరవాణి లో మాట్లాడి జరిగిన ప్రమాదం గురించి వివరించి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఇందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నష్టపరిహారం అందేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారని జువ్వాడి నర్సింగరావు తెలిపారు అనంతరం మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు ఎన్నికల్లో గెలుపు కొరకు బ్రిడ్జి నిర్మాణం చేస్తామని బాండ్ పేపర్ రాసి ఇచ్చి మాట తప్పారని అలాంటి మాట తప్పే సాంస్కృతి మాకు లేదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు కొండ్రికర్ల ప్రజల దశాబ్దాల కోరిక ఈ బ్రిడ్జి నిర్మాణం అని దీనిని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు అనంతరం మెట్పల్లి మండలం కొనరావుపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఈత వనం కాలిపోగా అట్టి ఈతవనాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానన్నారు అనంతరం మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్. వివిధ గ్రామాల సర్పంచ్ లు.కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న గ్రహీతలకు ఘన సన్మానం

**కోరుట్ల జగిత్యాల జిల్లా జనంసాక్షి :**కోరుట్ల పట్టణానికి చెందిన బైరి విజయ్ కుమార్ బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్, వనతడుపుల అంజయ్య కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసిన "దళిత రత్న" అవార్డు పట్ల కోరుట్ల పట్టణ ప్రజలు, మేధావులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోరుట్ల సి. ప్రభాకర్ గ్రంథాలయ ఆవరణలో చెన్న విశ్వనాథం అడ్వకేట్ అధ్యక్షతన అభినందన సభ ఘనంగా నిర్వహించారు. సమాజంలో దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల బైరి విజయ్ కుమార్, వనతడుపుల అంజయ్య, చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఓటారికారి శ్రీనివాస్ సభలో పేర్కొన్నారు. సమాజ సేవలో వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దళిత సమాజ హక్కుల పరిరక్షణలో సామాజిక చైతన్య నిర్మాణంలో మరియు న్యాయ పరిరక్షణలో వారు చేస్తున్న సేవలు యువతకు ఆదర్శమని సభలో మరిపెల్లి గంగాధర్ అడ్వకేట్ కొనియాడారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు అయిన బైరి



విజయకుమార్ మరియు వనతడుపుల అంజయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చెన్న విశ్వనాథం, ఓటారికారి శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, బద్ది నర్సయ్య, అలాల సత్యనారాయణ,ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ , బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతుల వేదిక కన్వీనర్ మరిపెల్లి గంగాధర్ , తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు తుల రాజేందర్, కార్మిక నాయకులు సుతారి రాములు , పట్టణ ప్రముఖులు మరియు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి ప్రతినిధి, మే 24 (జనంసాక్షి)**
జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు.రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది . ఎట్టే మధ్యవర్తులు, మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు.ఈ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడంతో పాటు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతింటుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

**రేపటి నుండి మహిళా సాధికారిత కార్యక్రమాలు ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.మహిళల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాల్లో మహిళల భద్రతపై అవగాహన, పోషణ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్య పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామాలు, మండలాలు, పట్టణ స్థాయిలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, , ఏసిఎల్‌బి ఎన్‌వీ గిరి ఇంచార్జి, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఎమ్ శ్రీకాంత్, డిఆర్‌డిఓ దామోదర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**కథలాపూర్, మే 24(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామానికి చెందిన 1999–2000 సంవత్సరం పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న తోటి మిత్రుడు కొద్దిరోజుల క్రితం కలిగొట గ్రామ శివారులో మృతి చెందడంతో గంగాధర్ కుటుంబానికి తోటి మిత్రులు కిరణ్ రావు, రఘుపతిరావు, తిరుపతి, లింగాధర్,సాంబయ్య, శ్రీనివాస్, రాజు, జలంధర్, మురళి, సుమన్ కలిసి వారి కుంటుంబానికి 50 వేల రూపాయలు నగదు సహాయం అందించడం జరిగింది.

**పెగడాపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలు**

**బోధన్, మే 24 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాలను సమర్పించారు. ప్రతీ యేడాది నిర్వహించే బోనాలలో ముదిరాజ్ కుటుంబ మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయంకు చేరుకొని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఒడ్డెన్న, గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ షబ్బీర్, విడిసి చైర్మన్ సాయిబాబా, కుల సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట మే 24 (జనంసాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమీద్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గంభీరావుపేట గాంధీ చౌక్ వద్ద టపాకాయలు కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమీద్ మాట్లాడుతూ ఆ దేవుని కృపతో ఆరోగ్యంగా ఉండాలని భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు పొందాలని కొనియాడారు భారతదేశంలో కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారని వారి సారథ్యంలోనే రానున్న శాసనసభ ఎన్నికలకు వెళ్ళబోతున్న అంటూ స్పష్టం చేశారు కొన్ని మీడియా ఛానల్లు కావాలనుకుని మహేష్ కుమార్ మీద దుష్ప్రచారం చేస్తున్నాయని కేవలం కాంగ్రెస్ పార్టీ బలాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి వార్తలు ప్రసారం చేస్తున్నాయని రానున్న రోజుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మండల స్థాయి కమిటీల ద్వారా కాంగ్రెస్ బలోపితంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడ పోయిన ప్రభాకర్, మొహమ్మద్ ఆజం ఓరుగంటి నర్సింలు మేడ భాస్కర్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేషాల వెంకటి బంగ్లా రాజు గౌడ్ నాంపల్లి మల్యాల రాజ్వీర్ ఎలుక రాజు అక్క పెల్లి బాలయ్య శేఖర్ రాగుల మహేందర్ శనిగరపు శంకర్ నరేష్ లక్కం బాబుతదితరులు పాల్గొన్నారు



## తపస్వీలో టిపిసిసి చీఫ్ జన్మదిన వేడుకలు

**- చిన్నారుల కేక్ కట్ చేయించిన ఏఎంసీ చైర్మన్.నాయకులు**

**- ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

**ఆర్మూర్,మే 24(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని తపస్వి స్వచ్ఛంద సేవా సంస్థలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు,ఏఎంసి చైర్మన్ సాయిబాబా గౌడ్ చిన్నారులతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు,ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ శ్రీనివాస్,మోత్కురి లింగ గౌడ్ లు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయంలో చిన్న స్థాయి నుండి గొప్ప స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు.రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 100కు పైగా సీట్లు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిమ్మి రవి,పస్క నర్సయ్య, కొంతం మురళి, గంగూలీ, వాసు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ కు 15 లక్షల ఇన్సూరెన్స్



**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడగు గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్స్ కు 15 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ మంతిని మండల అభివృద్ధి అధికారి శ్రీజా రెడ్డి ఆధ్వర్యంలో చేయించినట్లు గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ.. గుంజపడుగు గ్రామంలో 8 మంది కార్మికులు ఉన్నారని వీరు చేస్తున్న సేవలు మర్చిపోలేనిమన్నారు. అలాగే గుంజపడుగు గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న ఎంపీడీవో శ్రీజా రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పాలక వర్గము ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి గారు మరియు ఎంపీఓ షబ్బీర్ గారు ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య బానేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు మర్చిపోలేనివని కొనియాడారు.15 లక్షలు ఇన్సూరెన్స్ పాలసీ పొందిన వారిలో అయిలి రవి, చెవుల శ్రీనివాస్, కంటే గణేష్, చింతం మొండయ్య, దహగం శ్రీనివాస్, ప్రకాష్,రాజేష్, మల్లేష్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత రత్న గ్రహీతలకు ఘన సన్మానం..

**కోరుట్ల జగిత్యాల జిల్లా జనంసాక్షి :**
కోరుట్ల పట్టణానికి చెందిన బైరి విజయ్ కుమార్ బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ మరియు వనతడుపుల అంజయ్య కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానం చేసిన "దళిత రత్న" అవార్డు పట్ల కోరుట్ల పట్టణ ప్రజలు, మేధావులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల సి. ప్రభాకర్ గ్రంథాలయ ఆవరణలో చెన్న విశ్వనాథం అడ్వకేట్ అధ్యక్షతన అభినందన సభ ఘనంగా నిర్వహించారు. సమాజంలో దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల బైరి విజయ్ కుమార్, వనతడుపుల అంజయ్య చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఓటారికారి శ్రీనివాస్ సభలో పేర్కొన్నారు. సమాజ సేవలో వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దళిత సమాజ హక్కుల పరిరక్షణలో సామాజిక చైతన్య నిర్మాణంలో మరియు న్యాయ పరిరక్షణలో వారు చేస్తున్న సేవలు యువతకు ఆదర్శమని సభలో మరిపెల్లి గంగాధర్ అడ్వకేట్ కొనియాడారు.



# మడిపల్లి గ్రామంలో ఈతవనం, తాటివనం పూర్తిగా దగ్ధం

### అగ్నిప్రమాద బాధిత గౌడ కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి..

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

**జమ్మికుంట, మే 24 (జనంసాక్షి):**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఈతవనం, తాటివనం పూర్తిగా దగ్ధమై గౌడ సోదరులు తీవ్రంగా నష్టపోయిన ఘటనపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే, జరిగిన నష్టంపై ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం కారణంగా జీవనాధారం కోల్పోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. బాధితులకు తక్షణ నష్టపరిహారం అందించాలంటూ జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అలాగే ఎక్సైజ్ సీఐ తో కూడా మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా బాధిత కుటుంబాలకు వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి గౌడ సోదరులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జమ్మికుంట పి ఎ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్,గౌడ కులస్తులు తదితరులు ఉన్నారు.

# తిలక్‌నగర్‌లో 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహణ..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్,గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిలక్‌నగర్‌లో నేర నియంత్రణ,ప్రజా భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తమ వాహన పత్రాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుని, సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఫైన్ల భయం కోసం కాకుండా,ప్రాణరక్షణ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని డీసీపీ స్పష్టం చేశారు. కేవలం తక్కువ దూరం పాల కోసమో,కూరగాయల కోసమో వెళ్లేటప్పుడు హెల్మెట్ అవసరం లేదనే ఆలోచన ప్రమాద కరమని తెలిపారు. ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ సంభవిస్తుందో తెలియదని,కాబట్టి ప్రతి ప్రయాణంలోనూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపడం, అతివేగంతో ప్రయాణించడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లుతుందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, అపరిచిత లింకులను ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయడం ద్వారా బ్యాంక్ ఖాతాల్లోని సొమ్ము ను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అదనపు



డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు లోనై మోస పోవద్దని సూచించారు. మోసపోయిన తర్వాత 100 లేదా 1930కు కాల్ చేయడం కంటే, ముందుగానే అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తపడటం ఉత్తమమని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిజిటల్ లావా దేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరరహిత సమాజ స్థాపనలో పోలీసులతో పాటు ప్రజల పాత్ర కూడా ఎంతో కీలకమని డీసీపీ అన్నారు. ప్రజలే యూనిఫాం లేని పోలీసులని పేర్కొంటూ,తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు ఇచ్చే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజల చొరవతోనే సమాజంలో నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని అన్నారు. యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గంజాయి సరఫరా లేదా విక్రయాలపై ఎలాంటి సమాచారం అందినా వెంటనే స్పందించి, వాటిని సమూలంగా నిర్మూలించేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణలో పోలీసులకు ప్రజల సహకారం అత్యంత అవసరమని,ఏ చిన్న అనుమానాస్పద సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత జీవితంలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకుని, మత్తుకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని డీసీపీ పిలుపునిచ్చారు.

## విద్యార్థి నాయకుడి నుండి టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ గౌడ్

### కమ్మర్పల్లి లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్

**కమ్మర్పల్లి మే 24(జనంసాక్షి)**
ఘనంగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ సాధారణ కుటుంబం లో జన్మించి కాంగ్రెస్ పార్టీ జెండాను నమ్ముకొని విద్యార్థి ఉద్యమాలతో తనదైన శైలిలో రాజకీయ గుర్తింపు సాధించుకొని, విద్యార్థి నాయకుడిగా,ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా,పిసిసి ఎన్నికల సభ్యునిగా,పార్టీ లో అనేక రకాల పదవుల్లో పనిచేసి పార్టీకి ఎనలేని కృషి చేశారాని అన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కార్యకర్తలలో మనోధైర్యాన్ని నింపుతూ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారు. పార్టీని అధికారం లోకి తేవడానికి అహర్నిశలు కృషి చేశారు. క్రమశిక్షణ, విశ్వసనీయతకు మారుపేరు మహేష్ కుమార్ గౌడ్ అన్ని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,మాజీ మండల అధ్యక్షుడు సుంకేట రవి,ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్,ఉప సర్పంచ్ తక్కురి శేఖర్,డీసీసీ ప్రధాన కార్యదర్శి మురళి,డీసీసీ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్,తక్కురి దేవేందర్ బోనగిరి లక్ష్మణ్,బద్దం తిరుపతి రెడ్డి, సుంకరి విజయ్ అడ్వకేట్ బుచ్చి మల్లయ్య,కమ్మర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ గౌడ్,సీనియర్ నాయకులు గంగ రెడ్డి,నిమ్మ ప్రసాద్,వన్నెలా రాజేశ్వర్, శివసరం గణేష్,డాక్టర్ నరేష్,శైలేందర్,అజర్,సాధుల్లా,మొకిమ్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.





### ధూంధాంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి ( జనంసాక్షి)**
మండలంలోని గన్నారం గ్రామంలో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 60 సంవత్సరాల పుట్టినరోజు శుభ సందర్భంగా గన్నారం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు ఆ భగవంతుని కృప ఎల్లవేళలా ఉండాలని ఉన్నంత పదవులు చేపట్టాలని ఆయుర్ ఐశ్వర్యాలు కలగాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా గన్నారం కాంగ్రెస్ కార్యకర్తలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు ఇందులో భాగంగా గన్నారం సర్పంచ్ సుజాత శ్రీనివాస్ గన్నారం కాంగ్రెస్ ప్రెసిడెంట్ రెడ్డి డాక్టర్ రాజేష్ గుండ్ల నవీన్ గుండ సుదర్శన్ డాక్టర్ రాజు గాండ్ల బైరయ్య నాయిని సాయిలు తోట భూమయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు జన్మదినంగా జంబి హనుమాన్ ఆలయంలో పూజలు

ఆర్మూర్,మే 24 (జనంసాక్షి):
తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జంబి హనుమాన్ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందన్నారు. పార్టీ బలోపేతం,కార్యకర్తల సం క్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం యువతకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో దూసు కుపోవాలని ఆకాంక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారాయణ, జంగిడి భోజన్న చిట్యాల నవీన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంలో కొత్త చట్టం... జూలై 1 నుంచి అమలు

**ముస్తాబాద్ మే 24 (జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వం దేశ గ్రామీణ ప్రాంతాల ముఖచిత్రాన్ని మార్చే దిశగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది దశాబ్దాలుగా అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో, కొత్త చట్టాన్ని తీసుకువచ్చిం ది, కొత్తగా తీసుకువ చ్చిన వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీ వికమిషన్ గ్రామీణ, వీబీ-జీరామ్ జీచట్టం- 2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. ఈ చట్టం అమలు ఎలా, పనుల పర్య వేక్షణ బాధ్యత ఎవరిది, పథకానికి ఎవరు అర్హులు, పని దినాలెన్ని, వేతనాల చెల్లింపులు ఎలా, రాష్ట్ర ప్రభుత్వాల విధులేంటి.. అన్న అంశాలను అందులో పేర్కొంది. లబ్ధిదారులు ఉపాధి హామీ చట్టం నుంచి వీబీ-జీరామ్‌జీ చట్టానికి మారే ప్రక్రి యను వివరించింది. ఈ చట్టం దేశవ్యాప్తం గా జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో ముసా యిదా నిబంధనలపై అభ్యంతరాలుంటే జూన్ 21లోగా తెలియజేయాలని రాష్ట్రాలను, నిపుణుల ను, సంస్థలను, ప్రజా సంఘాలను కోరింది. ముసాయిదాలో పేర్కొన్న దాని ప్రకా రం.. వీబీ- జీరామ్‌జీ చట్టం అమలుకు కేంద్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఇందులో కేంద్రగ్రామీ ణాభివృద్ధి శాఖ, నీతి ఆయోగ్ నుంచి ప్రతి నిధులు, కేంద్రమంత్రు లు, రాష్ట్రాల ప్రతినిధు లు సభ్యులుగా ఉంటా రు. ఇక, కేంద్రస్థాయి లోనే సెంట్రల్ గ్రామీణ్ రోజ్‌గార్ గ్యారంటీ కౌన్సిల్ పనులను పర్యవేక్షిస్తుంది. చట్టం అమలును చేస్తుంది,ఈ చట్టంలో ఒక కూలీకి ఏడాదిలో కల్పించాల్సిన పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచారు. కూలీలు కోరిన 15రోజుల్లోగా పని ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే, వారికి భృతిని చెల్లిం చాలి. పని కల్పించడం ఆలస్యమైన మొదటి 30రోజుల్లో.. రోజువారీ గా కనీసం పావు వంతు వేతనం చెల్లించాలి. తర్వాత కూడా పని కల్పించక పోతే సగం వేతనాన్ని చెల్లించాలని ముసా యిదా నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేవైసీ చేసుకున్న వారందరినీ కొత్త చట్టం కింద గుర్తిస్తారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కామారెడ్డి ప్రతినిధి, మే 24 (జనంసాక్షి)
ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు మన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ప్రియతమ నాయకుడు, తెలంగాణ కాంగ్రెస్ రథసారథి, టీపీసీసీ అధ్యక్షుడు గౌరవనీయులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఇంతటి ఉత్సాహం మధ్య జరుపుకోవడం మనకందరికీ గర్వకారణం. ఈ శుభ సందర్భంగా వారికి మనందరి తరపున, తెలంగాణ కాంగ్రెస్ కుటుంబం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ కేవలం ఒక పదవిలో ఉన్న నాయకుడు మాత్రమే కాదు... ఆయన సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన ఒక అద్భుతమైన యోధుడు. విద్యార్థి దశలోనే ఎన్నికలలో ఎన్ ఎస్ యుఐ నాయకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీగా, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్సీగా... ఇలా ఎన్నో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, నేడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా మనల్ని నడిపిస్తున్నారన్నారు. ఏ పదవి చేపట్టినా, దానికి పూర్తి న్యాయం చేయడం ఆయన శైలి అని వివరించారు. నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం మహేష్ కుమార్ గౌడ్ . ఎంతోమంది నాయకులను సమన్వయం చేస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలను గుండెలకు హత్తుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తున్న విధానం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధత, నిజామాబాద్ గడ్డ నుంచి గాంధీ భవన్ వరకు ఆయన సాగించిన రాజకీయ ప్రయాణం ప్రతి ఒక్క కార్యకర్తకు ఒక పాఠం.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రజా ప్రభుత్వానికి, పార్టీ యంత్రాంగానికి మధ్య ఒక బలమైన వారధిగా ఉంటూ, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నిరాడంబరత, కష్టపడే తత్వం, అందరినీ కలుపుకుపోయే గుణమే ఆయన్ని ఈరోజు ఈ స్థాయిలో నిలబెట్టాయని ఈ పుట్టినరోజు సందర్భంగా మనం ఒకటే సంకల్పం తీసుకుందాం. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, రాహుల్ గాంధీ ఆశయాల సాధన కోసం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి మనమంతా సైనికుల్లా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. భగవంతుడు మహేష్ కుమార్ గౌడ్ కి ఆయురారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని, వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, ప్రజలకు, పార్టీకి మరింత ఉన్నతమైన సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అంజాద్, సత్యం, అన్వార్, లడ్డు ,కో ఆప్షన్ ముబాషీర్ అలీ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజా గౌడ్, పట్టణ అధ్యక్షులు సందీప్, టీపీసీసీ ఎన్ఆర్ఐ ప్రెసిడెంట్ పర్వేష్, వలీ కౌన్సిలర్స్ మాసూద్, రవి కుమార్,కిషన్ రావు ,భాను, ప్రవీణ్ రెడ్డి ,సురేష్, ,భరత్, భాస్కర్, జమీల్, శంకర్, గంగాధర్ ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి: అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి ప్రతినిధి, మే 24 (జనంసాక్షి)
ఆదివారం మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, లచ్చాపేట గ్రామాలను. అదనపు కలెక్టర్ విక్టర్ సందర్శించారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపీసీ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి (డీసీవో)తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.తదుపరి భిక్కనూర్‌లోని సప్తగిరి పీబీఆర్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి మిల్లర్‌తో మాట్లాడి ఎలాంటి ఆలస్యం లేకుండా రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భనలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.





## బదనకల్ గ్రామంలో శ్రమదానం

ముస్తాబాద్ మే 24 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చిన గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మేరకు గ్రామ యువత యువకులు, పెద్దమనుషులు అధిక సంఖ్యలో పాల్గొని చెరువు కట్టపై పిచ్చి మొక్కలను తొలగించి కోతుల బెడత లేకుండా చర్యలు తీసుకొని ప్రతివారం గ్రామంలోని చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా శ్రమదానం చేసినట్లు గ్రామ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ రక్షణ సేన పార్టీ రామగుండం నియోజక వర్గం ఇంచార్జీగా అందె సదానందం..

గోదావరిఖని, జనంసాక్షి :
తెలంగాణ రక్షణ సేన పార్టీ (టీఆర్ఎస్) రామగుండం నియోజక వర్గం ఇంచార్జీ గా తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న అందె సదానందంను టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నియమించారు. ఈ సందర్భంగా అందె సదానందం మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జెండా పండుగ కార్యక్రమాల సందర్భంగా నియోజక వర్గం ఇంచార్జీ లను ప్రకటించడం జరిగిందని,ఇందులో భాగంగా రామగుండం నియోజక వర్గం ఇంచార్జీ గా తనను నియమించడం జరిగిందని , ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత కు అందె సదానందం ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని రామగుండం నియోజక వర్గం లోని ప్రతి డివిజన్ లో అంతర్గాం,పాలకుర్తి మండలాలలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలను విస్తరించడానికి, బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అందె సదానందం తెలిపారు.



# గన్నేరువరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయడమే లక్ష్యం



**గన్నేరువరం, మే 24 (జనంసాక్షి):**
గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి సరైన చికిత్స అందించడం లక్ష్యంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం గన్నేరువరం మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రజలు సాధారణ అనారోగ్య సమస్యల నుంచి గుండె, మధుమేహం, రక్తపోటు, మహిళల ఆరోగ్య సమస్యల వరకు పలు వ్యాధులతో బాధపడుతున్నప్పటికీ, సరైన వైద్య పరీక్షలు చేయించుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 మందికి పైగా రోగులు శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యులు ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. సాధారణ వైద్య సేవలకే పరిమితం కాకుండా, సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం ఈ శిబిరం ప్రత్యేకతగా నిలిచింది. శిబిరంలో పాల్గొన్న మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్.వాసుదేవరెడ్డి గుండె సంబంధిత సమస్యలపై రోగులకు అవగాహన కల్పిస్తూ, ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక అలసట వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రారంభ దశలోనే గుండె సంబంధిత వ్యాధులను గుర్తిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. జనరల్ సర్జన్ డాక్టర్ తాహా శస్త్రచికిత్స అవసరమయ్యే ఆరోగ్య సమస్యలపై రోగులకు వివరించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్. నాగరాజు సాధారణ వ్యాధులు, షుగర్, బీపీ వంటి సమస్యలపై ప్రజలకు సూచనలు అందించారు. గైనకాలజిస్టు డాక్టర్ నయన మహిళల ఆరోగ్య సమస్యలను పరిశీలించి తగిన సలహాలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా షుగర్ పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో వంటి కీలక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ద్వారా పలువురిలో ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది ప్రజలు లక్షణాలు తీవ్రమయ్యే వరకు ఆసుపత్రులను సంప్రదించరని, దాంతో చిన్న సమస్యలు పెద్ద ఆరోగ్య సమస్యలుగా మారే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందడంతో పాటు, వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించే అవకాశం కలుగుతుందని వివరించారు.
రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, తదుపరి చికిత్స అవసరమైన వారికి ప్రత్యేక సూచనలు అందించారు. ఆరోగ్య పరిస్థితి మరింత పరిశీలన అవసరమని గుర్తించిన రోగులను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించి ఆధునిక వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. నగరాలకు వెళ్లలేని ప్రజలకు వారి ప్రాంతానికే నిపుణుల వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం. పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నాం. అవసరమైతే రోగులను కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తాం" అని తెలిపారు. గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామంచ స్వామి, వార్డు సభ్యులు, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, గరిగె అనిల్ కుమార్, మనోజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

## డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
- మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి

**పెద్దపల్లి,మే 24(జనంసాక్షి) :** పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. 100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా మేనేజర్ శ్రీకాంత్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి కౌన్సిలర్ చేయూత

**సిరిసిల్ల టౌన్ మే 23 (జనంసాక్షి)**
సిరిసిల్లలోని సుందరయ్య నగర్ చెందిన టాక్ అమ్మన్ కౌర్- జగ్గు సింగ్ ల కూతురు జమున వివాహానికి 36వవార్డు కౌన్సిలర్ కల్లూరి రేణుక-రాజు చేయూతనందించారు. 50 కిలోల బియ్యాన్ని అందించి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, గోక లక్ష్మీరాజం, ఎర్రం రాజు, కుల్ల శ్రీనివాస్, కోడూరి మల్లేశం, కల్లేపల్లి రమేష్, నంగునూరి శ్రీనివాస్, వధువు బంధువులు పాల్గొన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

యాదవ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మండల యాదవ సంఘం నాయకులు



**గంభీరావుపేట మే 24(జనంసాక్షి ):**
యాదవులు ఐకమత్యంగా ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్ లు అన్నారు. ఆదివారం ఇటీవల గెలుపొందిన ముచర్ల, లింగన్నపేట గ్రామాల యాదవ ప్రజా ప్రతినిధులను మండల యాదవ సంఘం ఆద్వర్యంలో నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా కృష్ణ కాంత్ మాట్లాడుతూ.. విద్యావంతులను ప్రోత్సహించి ఉన్నత స్థితిలో ఎదిగేందుకు సంఘం కృషి చేయాలన్నారు. చిన్న, పెద్ద తారతమ్యాలు లేకుండా అందరూ సహకరించుకుంటే అన్నిరంగాల్లో ముందుంటారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవుల మల్లేశంయాదవ్ మండల నాయకులు గొడుగు దేవయ్య యాదవ్, బినేమెని శ్రవణ్ యాదవ్,ప్రజాప్రతినిధులు స్వామి, యాదవ్ రమ్య యాదవ్ చిగురు యాదమ్మ కావేటి మౌనిక యాదవ్ పర్శరాములు యాదవ్ జుట్టు శ్రీనివాస్ కట్ట స్వామి యాదవ్ మాషణపేట దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ వార్డు సభ్యురాలు స్వరూప మృతి

**సుల్తానాబాద్,మే 24(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మున్సిపల్ అశోక్ నగర్ కు చెందిన మాజీ వార్డు సభ్యురాలు గిరుగుల స్వరూప గుండె పోటుతో ఆదివారం మృతి చెందింది. ఐదు సంవత్సరాలుగా గిరుగుల స్వరూప వార్డు సభ్యురాలుగా సేవలు అందించారు. స్వరూప మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.



## వడదెబ్బతో మహిళ మృతి

**ఎలిగేడు,మే 24(జనంసాక్షి) :**
రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రత లకు ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన గంద్ర సత్తెమ్మ(65) మహిళ వడ దెబ్బ తగిలి ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.



## రైతు ఆత్మహత్య యత్నం- లారీలు రావడం లేదని ఆందోళన

### - నెల రోజులుగా సతమతమవుతున్న రైతు మూల సంతోష్ రెడ్డి- అసలే ఎండాకాలం

**సుల్తానాబాద్,మే 24(జనంసాక్షి) :**
కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన రైతు మూల సంతోష్ రెడ్డి ఆదివారం ఐకెపి సెంటర్లో వరి ధాన్యం కాంటాలు పెట్టిన లారీలు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తూ, తమకు రావలసిన లారీలను ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారంటూ లారీ ఎక్కి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి ప్రయత్నించగా దగ్గరలో ఉన్న రైతులు నివారించడంతో ప్రాణహాని తప్పింది. వెంటనే ఎస్సై అశోక్ రెడ్డి వేరే లారీని పంపించడంతో రైతు మూల సంతోష్ రెడ్డి శాంతించారు. గత నెల రోజులుగా పెగడపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో వరి కాంటాలు పెట్టిన లారీలు, రాకపోవడంతో రైతు మూల సంతోష్ రెడ్డి విధి లేని పరిస్థితుల్లో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కాల్వ శ్రీరాంపూర్ రోడ్డు క్రాసింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది.




## మెట్టుపల్లి జువ్వాడి భవన్ లోటీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నరసింగారావు

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనంసాక్షి :** మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్బంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో లో కాంగ్రెస్ పార్టీ బలం గా వుంది అని వారు అధ్యక్ష పదవి చెప్పటి నుండి వచ్చిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిది అని అన్నారు. రాబోవు రోజులో కుడా మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వనీ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్. మండల పరిషత్ ఎన్నికల్లో అధ్యధిక స్థానాలు గెలుపొందుతానీ అని జువ్వాడి నర్సింగ్ రావు గారు ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తో పాటు మున్సిపల్ వైస్ చేర్మెన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్ లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి పట్టణ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కోరుట్ల మండల అధ్యక్షుడు అంజిరెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు ముఖిమ్ జెట్టి లక్ష్మణ్ జాకీర్ మహేందర్ రాజారాం దొర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

